క్లుప్తంగా

జల్‌జీవన్ మిషన్ పనులు ప్రారంభించాలి

మండవల్లి: జల్‌జీవన్‌మిషన్ పనులు వెంటనే ప్రారంభించాలని ప్రజాస్వామ్య ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, మండల అధ్యక్షుడు తెంటు అప్పారావు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. పెరికెగూడెం, భైరవపట్నం, లింగాల గ్రామాల్లో పనులు ప్రారంభించినప్పటికీ మండవల్లిలో పనులు ప్రారంభించకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. రూ.68 లక్షలు నిధులు మంజూరైనప్పటికీ స్థానిక పంచాయతీ చొరవచూపడం లేదన్నారు. కాంట్రాక్టర్ పైపులు మండవల్లిలో స్టాక్ పెట్టారని, పనులు ప్రారంభించకపోతే ఉపయోగమేమిటని ప్రశ్నించారు. వెంటనే పనులు ప్రారంభించేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్తిక సమారాధన

మండవల్లి: స్థానిక భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద గురువారం కార్తిక సమారాధన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండవల్లి సమీప గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము), చేబోయిన వీర్రాజు, గుమ్మడి వెంకటేశ్వరరావు, గుడివాడ మురళీకృష్ణ, కొల్లా కృష్ణ, మెండా సురేష్, పెద్దిరెడ్డి శేషు, పి.బాబ్జి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

కూచిపూడి(మొవ్వ): మండలంలోని కూచిపూడి గ్రామంలోని సిద్దేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ తరగతులను గురువారం నిర్వహించారు. కూచిపూడి కాంప్లెక్స్ చైర్మన్ గుంటూరు వెంకట సత్య ప్రసాద్ విద్యార్థులకు సులభరీతిలో బోధనా విధానంపై పలు సూచనలు ఇచ్చారు. సీ,డీ గ్రేడులు సాధించిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. అనంతరం తెలుగు, ఇంగ్లిషు, లెక్కలు పరిసరాల విజ్ఞానంపై ఉపాధ్యాయులు బృంద చర్చ నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు పాగోలు రమేష్ బాబు, కూచిపూడి స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి లంకపల్లి శ్రీనివాసరావు, సీఆర్పీ తాతా సమర్పణరావు, 38 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్నసమారాధన

గుడివాడ టౌన్: స్థానిక గౌరీశంకరపురంలో శ్రీ గౌరీశంకర స్వామి దేవస్థానంలో (చిన్నశివాలయం) గురువారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ ఈఓ నటరాజన్ షణ్ముగం మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిసిన సందర్భంగా శాంతి నిమిత్తం అన్నసమారాధన నిర్వహించామన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నాభిషేకం

పామర్రు: స్థానిక విజయవాడరోడ్డులో ఉన్న అంకమ్మ తల్లి దేవస్థానంలోని రేణుకా పరమేశ్వరునికి గురువారం ఘనంగా అన్నాభిషేక కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆలయంలో స్వామికి పంచామృతాలతో ఆవుపాలు తదితరాలతో అభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామికి అన్నాభిషేకం చేశారు. రుద్ర, శ్రీసూక్త నవగ్రహ పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో దేవి హోమం చేశారు. స్వామికి భక్తులు కొల్లి శ్రీనివాసరెడ్డి, సుశీల దంపతులు, భీమవరపు శ్రీనివాసరెడ్డి, కృష్ణకుమారి దంపతుల సౌజన్యంతో అన్నాభిషేకం జరిగింది. భక్తులు అందరికీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వరదా అప్పారావు, కమిటీ సభ్యులు కాటూరి వెంకట మురళీ కృష్ణ, ఉటుకూరి ఉమామహేశ్వరరావు, మేకా పేరయ్య, తదితరులు పాల్గొన్నారు.

భక్తులను అలరించిన రుక్మిణీ కల్యాణం

పామర్రు: స్థానిక రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం రుక్మిణీ కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు జగదీష్ దంపతుల సౌజన్యంతో కల్యాణ మహోత్సవం నిర్వహించారు. విశ్వక్సేనపూజ పుణ్యాహవచన, కలశ స్థాపన, మండపారాధన అనంతరం స్వామికి విశేషంగా అభిషేకాలను చేశారు. కంకణ ధారణ వర పూజ తదుపరి అమ్మవారికి స్వామి వారికి సుమూహర్తంలో జీలకర్ర బెల్లం పెట్టారు. తమిరిశ వేద ప్రకాశ్‌ఆధ్వర్యంలోఆలయంలో కల్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. నీరాజన మంత్రపుష్పాలను ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఆలయ మేనేజర్ కందుల వెంకటరెడ్డి, అర్చకులు ఆర్ ప్రసాద్, ఆర్.గోపి, ఆర్ ఎల్.ఆర్.ప్రసాద్ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గౌరవం

కైకలూరు: విధి నిర్వాహణలో అంకితభావంతో పనిచేసే ఉద్యోగులు గౌరవించబడతారని తహసీల్దారు బి.మురళీకృష్ణ అన్నారు. తహసీల్దారు కార్యాలయం వద్ద గురువారం కైకలూరు-2, గ్రామ రెవెన్యూ అధికారి కేఎల్ఎస్ ప్రసాద్ ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర రెవెన్యూ అసోషియేషన్ వ్యవస్థాపకుడు వీర్ల శ్రీరామమూర్తులు, అధ్యక్షుడు కోనా అంజనీకుమార్, నాయకులు గుమ్మడి గంగాధర్ హాజరయ్యారు. వీఆర్వోలు ప్రసాద్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానించారు. డెప్యూటీ తహసీల్దారు ఎండీ ఇబ్రహీం, ఆర్ఐ ప్రసాద్ పాల్గొన్నారు.

ఆశలు వరించిన వేళ


అగినపర్రులో ధాన్యం కాటా వేస్తున్న కూలీలు


ధాన్యపు బస్తాలు

- ఆశాజనకంగా వరి దిగుబడులు
- ఆర్బీకేల్లో ధాన్యం కొనుగోళ్లు
- ఎకరాకు 45–48 బస్తాల దిగుబడి
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

పమిడిముక్కల: వరి దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. ఎకరాకు 45 నుంచి 48 బస్తాల దిగుబడి లభిస్తోంది. దీనికి తోడు మద్దతు ధర లభిస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరికోతలు, కట్టేతలు ముమ్మరంగా సాగుతుండటంతో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి.
మండలంలో 20 వేల ఎకరాల్లో వరిసాగు చేశారు. 20 వేల ఎకరాలకు ఈ–క్రాప్ నమోదైంది.

ముమ్మరంగా పనులు..

యంత్రాలతో వరి నూర్పిడులు, కూలీలతో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో రైతులు, కూలీలు పూర్తిగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ధాన్యం కొనుగోళ్లకు మండలంలోని 16 ఆర్బీకేల్లో 16 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ఇప్పటి వరకు 855 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.1.88 కోట్లు రైతులకు చెల్లించారు.

పెరిగిన ఖర్చులు..

వాతావరణ మార్పులతో కోత, కట్టేత, నూర్పిడి ఖర్చులు ఒక్కసారిగా పెంచడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. యంత్రంతో నూర్పిడికి గంటకు రూ.3500, కోతకు రూ.4 వేలు, కట్టేతకు రూ.4 వేల చొప్పున ఖర్చవుతుందని, ధాన్యాన్ని ఆరబెట్టుకొని ఆర్బీకేలకు తీసుకెళ్లాల్సి ఉందని రైతులు చెబుతున్నారు.

ధరలు ఇలా..

మద్దతు ధర రూ.1653 తేమశాతం 17 వస్తే ఇస్తున్నారు. తేమశాతం 17 నుంచి 24 వరకు ఉంటే పాయింట్‌కు రూ.22 చొప్పున తగ్గిస్తున్నారు. మబ్బులు పట్టడంతో హడావుడిగా నూర్పి తీసుకెళితే 17 నుంచి 30 శాతం వరకు తేమవస్తోంది. పచ్చి పంటను కోయకుండా, ఎండిన పంటను మాత్రమే కోసి ఆరబెట్టుకొని తీసుకొస్తే మద్దతు ధర లభిస్తుందని ఆర్బీకే సిబ్బంది తెలిపారు. సకాలంలో సాగునీరు విడుదల చేయడం, పంట ఆశాజనకంగా ఉండటంతో 40 నుంచి 48 బస్తాలకు దిగుబడి పెరిగిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నాలుగు రోజుల్లో డబ్బులొచ్చాయి..



ధాన్యం తోలిన నాలుగు రోజుల్లో నా బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమయ్యాయి. రైతుల ఇబ్బందులు గుర్తించి ముందు చూపుతో చెల్లింపులు చేయడం సంతోషకరం. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.
–అక్కినేని సతీష్, పీఏసీఎస్ చైర్మన్, అగినపర్రు

రైతుల పాలిట వరాలు..



ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతుల పాలిట వరంగా మారాయి. నూర్చిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లగానే తేమశాతం పరీక్షించి తీసుకొంటున్నారు. సకాలంలో గోనె సంచులు అందిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరు బాగుంది.
–వీరంకి వెంకటేశ్వరరావు, కౌలురైతు, అగినపర్రు

ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు..



ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేశాం. కొనుగోళ్లు ఊపందుకున్నాయి. లక్ష గోనెసంచులు సిద్ధంగా ఉన్నాయి. తుఫాన్ ప్రభావం ఉన్నందున కోతలు వాయిదా వేసుకోవాలి. కోత కోసినవి వెంటనే కుప్పలు వేసుకోవాలి. కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలి. –గణేష్‌రెడ్డి, ఏఓ, పమిడిముక్కల

నేడు మండలంలో మంత్రి పర్యటన

మొవ్వ: కోసూరు, పెదముత్తేవి గ్రామాల్లో శుక్రవారం పలు కార్యక్రమాల్లో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పాల్గొననున్నారని పార్టీ మండలాధ్యక్షులు రాజులపాటి రాఘవరావు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు కోసూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, కల్యాణ మండపం, విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొంటారన్నారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరిలు పాల్గొంటారు పెదముత్తేవి లంక భూముల పట్టాల పంపిణీ ఉంటుంది.

39 మంది పేదలకు పట్టాల పంపిణీ


ముదినేపల్లిలో పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్ : అసైన్డ్ భూములకు సంబంధించి పంపిణీ చేస్తున్న పట్టాలతో పేదలకు ఆర్థిక శక్తి సమకూరుతుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఎస్సైన్డ్ భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ 2003వ సంవత్సరానికి ముందు కేటాయించిన అసైన్డ్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి లబ్ధిదారులకు శాశ్వత హక్కులతో పట్టాలు పంపిణీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగనన్నకు దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా 39 మందికి పట్టాలు పంపిణీ చేశారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధ, వైఎస్సార్ సీపీ నాయకులు మోట్రు ఏసుబాబు, కోమటి విష్ణువర్ధన్, శీలం రామకృష్ణ, అల్లాభక్షు, తహసీల్దార్ కె.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

మిరపలో తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి


తోట్లవల్లూరు లంకలో మిర్చి పైరును పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్త రేవతి, చందు జోసఫ్

తోట్లవల్లూరు: మిరప పైరులో తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రేవతి తెలిపారు. తోట్లవల్లూరు (సౌత్) రైతుభరోసా కేంద్రంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యాన మిర్చి సాగు, సస్యరక్షణ చర్యలపై ఆమె గురువారం అవగాహన కల్పించారు. రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పంటను పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. మిర్చికి ఎక్కువగా వైరస్ తెగులు, కాయతొలుచు పురుగు, కొమ్మ, కాయ ఎండు తెగులు వస్తుందని డాక్టర్ రేవతి చెప్పారు. మిర్చిలో నల్లతామర పురుగుల నివారణకు పిప్రోనిల్ 40 గ్రాములు లేదా బ్రొఫ్లానిలైడ్ 34 మిల్లీలీటర్లు లేదా ఫ్లూక్సా మెటామిడ్ 160 మిల్లీలీటర్లు చొప్పున ఎకరాకు పిచికారీ చేసుకోవాలన్నారు. వైరస్ తెగుళ్లను వ్యాప్తి చేసే రసం పీల్చు పురుగులను అరికట్టాలంటే జిగురు అట్టలను వినియోగించాలన్నారు. ఉద్యానశాఖాధికారి చందు జోసఫ్, కేవీకే శాస్త్రవేత్త వెంకటలక్ష్మి, ఉయ్యూరు ఉద్యానశాఖాధికారి నాగదేవి, ఏఈఓ లక్ష్మణరావు, హెచ్ఈఓ శ్రీకాంత్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన సాధ్యం


పల్లెవాడలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జయమంగళ


శేరీగొల్వేపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ


పేరూరు సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రామిశెట్టి

- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కైకలూరు: ప్రతి గ్రామంలోనూ మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ చెప్పారు. పల్లెవాడ సచివాలయం వద్ద ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎంపీపీ అడవి కృష్ణ అధ్యక్షతన పార్టీ జెండా, సంక్షేమ పథకాల బోర్డును ఎమ్మెల్సీ, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ పల్లెవాడ సచివాలయ పరిధిలో రూ.4,69,459 నిధులతో ప్రత్యక్షంగా, పరోక్షంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. కొల్లేరు ఆపరేషన్ తర్వాత అదనంగా ధ్వంసం చేసిన భూములను పంపిణీ చేయడానికి దివంగత సీఎం రాజశేఖరరెడ్డి సమాయత్తం అవుతుంటే అప్పట్లో స్థానిక మాజీ ఎమ్మెల్యే యెర్నేని రాజారామచందర్, ఆయన సోదరుడు యెర్నేని నాగేంద్రనాథ్ అడ్డుకున్నారని తెలిపారు. నేడు సీఎం జగన్‌మోహన్ రెడ్డి కొల్లేరు ప్రజలకు పూర్తిన్యాయం చేస్తున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యురాలు కురేళ్ల బేబీ, ఎంపీటీసీ అసాధు కొండయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు అశోక్, పార్టీ నాయకులు సయ్యపురాజు గుర్రాజు, వరహాపట్నం, గోపవరం సర్పంచులు నాగమణి, వసంతకుమారి, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: ముఖ్యమంత్రి జగన్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. శేరీగొల్వేపల్లిలోని సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ మల్లాయపాలెం–2 సచివాలయం పరిధిలోని ఇప్పటి వరకు 2320 మంది రూ.6,83,91,756కోట్లు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ) కింద లబ్ధిపొందారని, మరో 902 మంది రూ.2,40,71,098 కోట్లు పరోక్ష ప్రయోజనాలు (నాన్ డీబీటీ) లబ్ధిపొందారని వెరసి మొత్తం రూ.9,24,62,854కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని స్పష్టం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, గ్రామ సర్పంచ్ పాతూరి లక్ష్మీ భవానీ, ఎంపీటీసీ సభ్యుడు అంగడాల శ్రీరామాంజనేయులు, కోఆప్షన్ సభ్యుడు చేబ్రోలు సురేష్, ఎంపీడీవో అనగాని వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, గ్రామ సచివాలయ కన్వీనర్ మద్దాల విజయ, నాయకులు గద్దే వెంకటరామాంజనేయులు(రాము), అంగడాల శివకుమార్, ఘంటా సురేష్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్రివాడలో రూ.16.51 కోట్లతో అభివృద్ధి

పమిడిముక్కల: మండలంలోని మద్రివాడ గ్రామంలో గురువారం 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి', పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో డీబీటీ కింద రూ.14.88 కోట్లు, నాన్ డీబీటీ కింద రూ.1.63 కోట్లు కలిపి మొత్తం రూ.16.51 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టినట్లు ప్రజలకు వివరించారు. ఈఓఆర్డీ కొండేటి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ ఊబ మల్లేశ్వరి, యలమంచిలి గణేష్, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, పరసా జగన్, ఉప సర్పంచ్ డొక్కు నాగకుమార్, యేనుగ మస్తాన్‌రావు, రాజేంద్ర, రాజు పాల్గొన్నారు.

కురుమద్దాలి(పామర్రు): మండలంలోని కురుమద్దాలి గ్రామ సచివాలయం వద్ద 'ఏపీకి జగనన్నే ఎందుకావాలి' కార్యక్రమం గురువారం నిర్వహించారు.శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగన్‌ను మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైస్‌ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, ఎంపీటీసీలు పీ రత్నకుమారి, వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ విజయభారతి, కార్యదర్శి అంజనీదేవి పాల్గొన్నారు.

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం పోలుకొండ గ్రామంలో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ పెయ్యల ఆదాం, సర్పంచ్ మానేపల్లి ఝాన్సీకుమారి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సచివాలయ పరిధిలోని 5,856 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.11 కోట్ల 97 లక్షలు, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.3 కోట్ల 3 లక్షలు, మొత్తం రూ.15 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి పి.రవికుమార్, పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: స్థానిక రాజేంద్రనగర్‌లోని 3వ వార్డు సచివాలయంలో 'ఏపీకి జగనన్న ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైద్య విభాగం జిల్లా కన్వీనర్ డాక్టర్ మలిరెడ్డి రవి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వార్డుకు సంబంధించి 2,319 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా రూ.7 కోట్ల 9 లక్షల 57 వేల 84, పరోక్షంగా 565 మంది లబ్ధిదారులకు రూ.2 కోట్ల 50 లక్షల 4 వేల 480, మొత్తం రూ.9 కోట్ల 59 లక్షల 61 వేల 564 వెచ్చించి ప్రజలకు మేలు చేశారని నిర్వాహకులు తెలిపారు. మున్సిపల్ మేనేజర్ ఐ శ్రీనివాసులు, టీపీఓ నాగేంద్రరావు, వైఎస్సార్ సీపీ మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, నాయకులు నయనవరపు శేషుబాబు, కొల్లిపర సాయి సుబ్రహ్మణ్యం, దుడ్డు చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

కాజ(మొవ్వ): సామాజిక న్యాయం జరగాలన్నా..అన్ని వర్గాలకు సంక్షేమం అందాలన్నా అది సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమవుతుందని.. ఎంపీపీ కొండేటి ఇందిర పేర్కొన్నారు. కాజ–2 సచివాలయంలో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల బోర్డుని ఏర్పాటు చేశారు. గ్రామంలో పలు సంక్షేమ కార్యక్రమాల ద్వారా రూ.27.50కోట్లు ప్రభుత్వం కేటాయించినట్లు ఎంపీపీ తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు పేకేటి వెంకట లక్ష్మి, సర్పంచ్ కొడాలి భవాని, మండల సచివాలయ కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, ఉపసర్పంచ్ మంద శ్రీనివాస రెడ్డిలతో పాటు సచివాలయ, వార్డు కన్వీనర్లు, పంచాయితీ పాలక మండలి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కలిదిండి: పడమటపాలెంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు ఆవిష్కరించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. పార్టి జెండాను ఎగరవేశారు. జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, వెస్ ఎంపీపీలు కట్టా నాగలక్ష్మి, కూసంపూడి కనక దుర్గారాణి, తిరుమాని రమేష్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, సర్పంచ్‌లు సాన మీనా సరస్వతి, మాసిముక్కల మారుతి ప్రసన్న, బీసీ నాయకులు కొల్లాటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి

ముదినేపల్లి రూరల్ : ముఖ్యమంత్రి జగనన్నను ప్రజలంతా ఆశీర్వదించాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి మండలం పేరూరులో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండా దిమ్మె వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, సర్పంచ్ పుట్టి మాధవి రాణి, నాయకులు శీలం రామకృష్ణ, కోమటి విష్ణువర్ధన్, సోమా రామలక్ష్మి, అల్లాభక్షు, బత్తిన కిషోర్, పేతు రాజా, పెద్దిబోయిన రామకృష్ణ, గొరుముచ్చు శామియేలు, పుట్టి పార్వతి, రంగిశెట్టి కొండా, గణేషుల సురేష్ పాల్గొన్నారు.

భోగేశ్వరునికి లక్ష బిల్వార్చన పూజలు

కలిదిండి: కార్తిక మాసం పురస్కరించుకొని పాతాళ భోగేశ్వరస్వామికి గురువారం కలిదిండి వైద్యుడు అడివి సీతారాం ప్రసాద్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆధ్వర్యంలో స్వామి వారికి లక్ష బిల్వార్చన, అమ్మవారికి కుంకుమ, శివపార్వతిలకు శాంతి కల్యాణం నిర్వహించారు. అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఆలయ ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అశ్విని కుమార్, అరవింద్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీ గణపతి హోమం

గుడివాడ టౌన్: స్థానిక మెయిన్ రోడ్‌లో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. మొత్తం 79 మంది దంపతులు ఈ పూజాకార్యక్రమంలో పాల్గొని ఈ హోమం నిర్వహించారు. ఈఓ వీడీడీ ప్రసాద్ మాట్లాడుతూ లోక కల్యాణం కొరకు ఈ హోమం నిర్వహించామన్నారు. ఆలయ పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ బాధితులను ఆదరించాలి

కైకలూరు: ఎయిడ్స్ బాధితులను ప్రేమతో ఆదరించాలని దొడ్డిపట్ల హెచ్‌ఎం కట్టా విష్ణుమూర్తి అన్నారు. డిసెంబరు 1 ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురష్కరించుకుని పాఠశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ 1988 నుంచి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మూడు కోట్ల మంది ఈ వ్యాధికి బలయ్యారని వివరించారు. ఇంగ్లిషు అక్షరాల్లో ఎయిడ్స్ పదంలో విద్యార్థులు ఒదిగి ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు భాస్కరవర్మ, ప్రసన్నలక్ష్మి, సతీష్, అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

రామలింగేశ్వరునికి అష్టోత్తర కలశాభిషేకం

కైకలూరు: స్థానికి శ్యామలాంబ దేవస్థాన ఆవరణలో గురువారం రామలింగేశ్వరునికి అష్టోత్తర కలశాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు 108 కలశాలతో స్థానిక భవానమ్మ తాగునీటి చెరువు నుంచి నీటిని తీసుకొచ్చారు. లంక ఫణిశర్మ అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈఓ వీఎన్‌కే శేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. రామలింగేశ్వర, శ్యామలాంబ దేవస్థానాల చైర్మన్లు బూరుబోయిన మోహనరావు, గుర్రం రాంబాబు, ఉప్పులూరి రాజశేఖర్ దంపతులు, శ్రీమన్నారాయణ గోష్టి అధ్యక్షురాలు సీహెచ్ హేమలత, భక్తులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కైకలూరు: నిమ్మగడ్డ నాగభూషణం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని గురువారం ఎంపీపీ అడవి కృష్ణ, ఏలూరు జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కూనవరపు సతీష్ పరిశీలించారు. వసతులపై ఆరా తీశారు. విద్యార్థులు తాగునీటి సమస్య ఉందని చెప్పారు. మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మతులకు గురయ్యిందని హెచ్‌ఎం ముబీనా తెలిపారు. ప్లాంట్‌ను పరిశీలించి రూ.30 వేలు మరమ్మతులకు అవసరమవుతాయని గుర్తించారు. నాడు – నేడు నిధులు, దాతల సాయంతో పనులు చేయించాలన్నారు. ఎంఈఓ డి.రామారావు, తలారి జాన్, కుమ్మరిగుంట మదన్, విల్సన్, కిరణ్, కిషోర్, వంశీ పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు సహకరించాలి


మాట్లాడుతున్న ఆర్డీవో పద్మావతి

గుడివాడరూరల్: పోలింగ్ అధికారులకు, సిబ్బంది అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని గుడివాడ ఆర్డీవో పి.పద్మావతి కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ ఇప్పటికే గుడివాడ అర్బన్, మండలంలో పోలింగ్ కేంద్రాలు, ఓట్ల తొలగింపులు, చేర్పులు, మార్పులపై బీఎల్‌వోలు రికార్డులు సిద్ధం చేశారని, వీటి గురించి అన్ని రాజకీయ పార్టీల నాయకులకు వివరాలతో అందజేస్తున్నామని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తహసీల్దార్ కె.ఆంజనేయులు, ఎన్నికల డెప్యూటీ తహసీల్దార్ లోకరాజు, ఆర్ఐ నాగబాబు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీల స్థితిగతులపై జెడ్పీ సీఈఓ పరిశీలన

కలిదిండి: షెడ్యూల్ తెగలు, కొండ దొరల సామాజిక స్థితి గతులను కోరుకొల్లులో జెడ్పీ సీఈఓ కేఎస్ఎస్ సుబ్బారావు గురువారంపరిశీలించారు. ఇటీవల ఎస్టీల ఇంటి పట్టాలు, కుల ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజా ప్రతినిధులు సీఈఓకు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కోరుకొల్లు వచ్చి సామాజిక వర్గాలతో మాట్లాడారు. త్వరలో కుల ధ్రువీకరణ, ఇంటి పట్టాలను పంపిణీకి కృషి చేస్తామన్నారు.ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఎంపీడీఓదినతేజ్,ఈవోఆర్డీరాజారావు పాల్గొన్నారు.

ఆలయ హుండీ అపహరణ

తోట్లవల్లూరు: యాకమూరులోని ఓ ఆలయంలో హుండీ చోరీ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామంలో పుల్లేటి కట్ట రహదారి వెంబడి బోలెం అంకమ్మతల్లి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. హుండీని అపహరించారు. ఆలయ కమిటీ ప్రతినిధుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ విశ్వనాథ్ పరిశీలించారు. రూ.50 వేల వరకు చోరీ జరిగినట్లు అనుమానిస్తున్నామని తెలిపారు.